



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 15 | శుక్రవారం 22 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 15 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 FRIDAY AUGUST 2025 | PAGES : 8 | Rs :2-00


## ఎస్ఎల్‌బీసీ సొరంగం కోసం కీలక నియామకం.. ఇరిగేషన్ శాఖకు కొత్త సలహాదారు



న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ మార్గం పనులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసే లక్ష్యంతో భారత సైన్యానికి చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ హర్ పాల్ సింగ్‌ను నీటిపారుదల శాఖ సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం హర్ పాల్ సింగ్ రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ముఖ్యంగా ఎస్-ఎల్‌బీసీ సొరంగ మార్గం నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక సవాళ్లను అధిగమించి, పనులను సకాలంలో పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆయన సేవలను వినియోగించుకోనుంది.

## ఏపీ కేబినెట్ సమావేశం..

# 20కిపైగా అంశాలపై చర్చ



అమరావతి: ఏపీ సచివాలయంలో మంత్రివర్గం భేటీ అయ్యింది. కేబినెట్ భేటీలో దాదాపు 20కిపైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 2025-30పై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.పర్యాటక ప్రాజెక్టులకు భూముల కేటాయింపు కోసం రూపొందించిన మార్గదర్శకాలపైనా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అధికారిక భాషా కమిషన్ పేరును మండలి వెంకటకృష్ణారావు అధికారిక భాషా కమిషన్‌గా మార్చేందుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపనుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పునకు సంబంధించి నాలా చట్టసవరణలకు కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది.51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. అమరావతిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపుల సమీక్షకు, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి ఏపీ జీఎస్ అండ్ డబ్ల్యూఎస్ చట్టం-2022కు అవసరమైన సవరణలపై కేబినెట్‌లో చర్చకు రానుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్లకు టెండర్ కమిటీ సిఫార్సులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపనుంది. ఏపీ యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.కాకినాడ జిల్లా గన్నేపల్లి మండలం తాలూరు గ్రామంలో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధాన కాల్వ అభివృద్ధి పనులకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. చింతూరులో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను, 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి, 56 కొత్త పోస్టుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్‌కు స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పించడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్టసరవణకు ఆమోదం తెలపనున్నట్లు సమాచారం.

## రష్యా నుంచి చమురు: అమెరికాకు జైశంకర్ ఘాటు కౌంటర్



న్యూఢిల్లీ : రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయడంపై పశ్చిమ దేశాల నుంచి వస్తున్న విమర్శలను భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గట్టిగా తిప్పికొట్టారు. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నది భారత్ కాదని, చైనా, యూరోపియన్ యూనియన్‌లే ఆ స్థానంలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రష్యా పర్యటనలో ఉన్న ఆయన గురువారం ఒక మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా నుంచి మేమేమీ అతిపెద్ద చమురు కొనుగోలుదారులం కాదు, ఆ స్థానంలో చైనా ఉంది. అలాగే, సహజ వాయువును అత్యధికంగా కొంటున్నది యూరోపియన్ యూనియన్. 2022 తర్వాత రష్యాతో వాణిజ్యాన్ని విపరీతంగా పెంచుకున్న దేశాల్లో కూడా మేము లేము" అని జైశంకర్ వివరించారు. ఈ విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఆయన పరోక్షంగా సూచించారు.గతంలో అమెరికా వైఖరిని గుర్తుచేస్తూ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు అవసరమైతే రష్యా నుంచి కూడా చమురు కొనాలని గత కొన్నేళ్లుగా చెబుతూ వచ్చింది అమెరికాయే. వాళ్ల మాట ప్రకారమే మేం నడుచుకున్నాం. యాదృచ్ఛికంగా, మేం అమెరికా నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం, ఆ పరిమాణం కూడా పెరిగింది. అలాంటప్పుడు ఇప్పుడు ఈ విమర్శల వెనుక ఉన్న తర్కం ఏమిటో మాకు అర్థం కావడం లేదు" అని ఆయన అన్నారు.ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో రష్యాను నిలువరించేందుకే భారత ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించారని అమెరికా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మంగళవారం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జైశంకర్ ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# టీడీపీ ఎమ్మెల్యేపై పవన్ ఆగ్రహం

### కఠిన చర్యలకు ఆదేశాలు..!



అమరావతి: ఏపీలో డిప్యూటీ సీఎం కమ్ అటవీ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఓ విషయంలో సీరియస్ అయ్యారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ టీడీపీ ఎమ్మెల్యే అధికారులపై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆయనపై తక్షణ చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. అంతే కాదు పార్లమెంట్ లో ఓవైపు కేంద్రం తప్పు చేసి జైలుకు వెళ్తే 30 రోజుల్లో ప్రధాని, సీఎం, మంత్రుల్ని సైతం పదవీచ్యుతుల్ని చేసే బిల్లు తెస్తుంటే మీరెంత అనేలా టీడీపీ ఎమ్మెల్యేకు పవన్ వార్నింగ్ కూడా ఇచ్చారు.శ్రీశైలం అడవిలో రెండు రోజుల క్రితం అటవీ అధికారులపై స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచ రులతో కలిసి దాడి చేశారు. అర్ధరాత్రి పూట రెండు గంటల పాటు వారిని వాహనాల్లో తిప్పుతూ దాడికి పాల్పడ్డారు. దీనిపై ఆవేదన వ్యక్తం చేసిన అధికా రులు.. ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ ను సైతం బయటపెట్టారు. అంతే కాదు అటవీ మంత్రి పవన్ కళ్యాణ్ కు సైతం ఫిర్యాదు చేశారు. దీనిపై పవన్ సీరియస్ అయ్యారు.శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారని, ఈ ఘటనల్లో శాసనసభ్యులు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. బాధ్యులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పానన్నారు. చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకురా బోతోందని పవన్ తెలిపారు. తాము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, తాను కూడా అసెంబ్లీలో స్పష్టంగా చెప్పామని గుర్తుచే శారు. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తు న్నామన్నారు. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవా లన్నారు. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా గౌరవ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

## ఉప రాష్ట్రపతి పదవికి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు



న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా విపక్ష పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్, డీఎంకే తిరుచ్చి శివ, టీఎంసీ నేత శతాబ్ది రాయ్, శివసేన (యూబీటీ) సంజయ్ రౌత్, సీపీఐ(ఎం) జాన్ బ్రిటాస్‌లు ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 160 మంది ఎంపీలు ఆయనకు మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం. నామినేషన్ పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రశీదును అందజేశారు. ఈసందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై నిబద్ధత, వినయభావంతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. తన జీవితం ప్రజాస్వామ్య సంప్రదాయాలతో ముడిపడి ఉందన్న ఆయన.. ప్రతి వ్యక్తి గౌరవం పైనే భారత్ వాస్తవశక్తి ఆధారపడి ఉందన్నారు.మరోవైపు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఆగస్టు 20న నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. మొత్తం ఎలక్టోరల్ కాలేజీ సంఖ్య 781 కాగా మెజార్టీ మార్కు 391. అధికార పక్షానికి 422 మంది సభ్యుల మద్దతు ఉంది.

## ఏపీలో రూ.2 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. తాజాగా, విజయవాడ-చెన్నై జాతీయ రహదారిపై భారీ ఎత్తున ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న ముఠా గుట్టును రెడ్ శాండర్స్ యాంటీ-స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ బృందం రట్టు చేసింది. ఈ ఆపరేషన్‌లో కోట్ల విలువ చేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే, టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రకాశం జిల్లా కె. బిట్రగుంట గ్రామం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న ఒక లారీని ఆపి సోదా చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. లారీలో మొత్తం 83 దుంగలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో దాదాపు రూ. 2 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.టాస్క్‌ఫోర్స్ పోలీసులు, లారీతో పాటు అందులో ఉన్న ఎర్రచందనం దుంగలను సీజ్ చేశారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్ బృందాన్ని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా అభినందించారు. స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని ఆయన ప్రశంసించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో ప్రకటించిన బొత్స సత్యనారాయణ



అమరావతి: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించినట్టు వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. బీజేపీ నాయకులు తమను సంప్రదించి మద్దతు కోరారని, దీనికి తమ పార్టీ సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తమ పార్టీ ఆవిర్భావమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జరిగిందని గుర్తుచేశారు. గతంలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఎన్నికల్లోనే కాకుండా, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక కీలక బిల్లులకు కూడా వైసీపీ మద్దతు తెలిపిందని వివరించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, అనవసరమైన 'నంబర్ గేమ్' ఉండకూడదనే ఉద్దేశంతోనే ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.గతంలో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీకి, ఆ తర్వాత ద్రౌపది ముర్ముకు కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో ఆర్టికల్ 370 రద్దు, రైతు చట్టాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన వంటి అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచామని తెలిపారు.

# చంద్రబాబు, నితీశ్ టార్గెట్‌గా కేంద్రం కుట్ర

### తేజస్వి యాదవ్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒక కొత్త బిల్లు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఇది ఎన్డీయే కూటమిలోని కీలక మిత్రపక్షాలైన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లను బెదిరించి, తమ అదుపులో ఉంచుకోవడానికేనని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు.తీవ్రమైన నేరారోపణల కింద అరెస్టయిన ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు లేదా మంత్రులు 30 రోజుల్లోగా తమ పదవులకు రాజీనామా చేయాలని, లేదంటే వారిని తొలగించేలా ఈ బిల్లును రూపొందించారు. బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.ఈ బిల్లు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని తేజస్వి యాదవ్ ఆరోపించారు. ప్రస్తుతం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం టీడీపీ, జేడీయూ మద్దతుతోనే కొనసాగుతోందని, భవిష్యత్తులో వారిని రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేసేందుకే ఈ బిల్లును ఒక ఆయుధంగా వాడుకోవాలని చూస్తోందని ఆయన విమర్శిం చారు. దేశాభివృద్ధిని పక్కనపెట్టి, విధ్వంసకర వ్యూహాలు రచిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికే ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లను జైలుకు పంపారని గుర్తుచేశారు. ఇప్పుడు ఈ కొత్త చట్టం ద్వారా చంద్రబాబు, నితీశ్ వంటి నేతలను కూడా బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. అవసరమైతే వారిపై కొత్త కేసులు బనాయించి, తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి కేంద్రం ఎంతకైనా తెగిస్తుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు, ఈ బిల్లు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరి చేందుకు, తమకు నచ్చని నేతలను లక్ష్యంగా చేసుకునేందుకేనని ప్రతిపక్షాలు దుయ్యబడుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కాంగ్రెస్ పార్టీ వంటి ఇతర విపక్షాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# వరద పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: కృష్ణానది వరదల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి గురువారం కొల్లూరు మండలంలోని లంక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, గ్రామస్తులతో సమావేశమై పంటల నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారులు



వెంటనే పంట నష్టం అంచనాలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.?పర్యటనలో భాగంగా పోతుర్లంక డ్రెయిన్‌ను పరిశీలించిన కలెక్టర్, కాలువల రాకపోకలను నియంత్రించాలని సూచించారు. దోనెపూడి అగ్రికల్చర్ సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించి వారికి భరోసా ఇచ్చారు. పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ఉధృతిని పరిశీలించి, చిలుమూరులంక గ్రామంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.?ప్రస్తుతం కృష్ణా బ్యారేజీ నుంచి ఐదు లక్షల 13 వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోందని ఇంత కన్న అత్యధికంగా వస్తే జిల్లాలో వరద ముప్పు మొదట చిలుమూరులంక గ్రామమేనని కలెక్టర్ వివరించారు. అధిక వరద వస్తే ఈ గ్రామంలోకి నీరు చేరే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలలో 22 లంక గ్రామాలు వరద ముంపునకు గురియ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అయితే ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని చెప్పారు.?లంక గ్రామాల్లో ప్రతి నివాస ప్రాంతానికి 25 మంది సచివాలయ సిబ్బంది, ఇద్దరు మండల అధికారులను నియమించామని, రహదారులపై వరద నీరు ప్రవహించే చోట 24 గంటలు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాపలా కాస్తున్నారని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా ప్రతి ఇంటిని వారిని అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.?ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గత వరదల అనుభవంతో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ఆయన చెప్పారు. లంక గ్రామాల్లో ఒక నెల ముందుగానే నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, వృద్ధులు, మంచం పట్టిన రోగులు, దీర్ఘకాలిక రోగుల వివరాలు సేకరించామని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఆయన స్పష్టం చేశారు.పంట నష్టపోయిన రైతులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జీవో ప్రకారం పరిహారం అందిస్తామని, అవసరమైన చోట విత్తనాలను మళ్లీ పంపిణీ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రెండో హెచ్చరిక విడదాల అయితే వరద విపత్తు ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా జిల్లా అధికార యంత్రాగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.– కొల్లూరు మండల పర్యటనలో కలెక్టర్ ఆగ్రహంకొల్లూరు మండలంలోని చిలుమూరులంక గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ జె. వెంకట మురళి, అక్కడి యానాది కుటుంబాల జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, పక్క ఇళ్ళు లేవని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కె. నరసింహారావు పనితీరుపై



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ లేని కుటుంబాలకు వెంటనే ఆధార్‌తో పాటు రేషన్, జాబ్ కార్డులు ఇవ్వాలి. పక్క ఇళ్ళు కల్పించాలి. మూడు యానాది కుటుంబాలను %ా%4 ప్రోగ్రాంలో తహసీల్దార్ దత్తతకు తీసుకోవాలని ఆదేశించారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటనలో ఇంచార్జి జేసీ జీ. గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, రేపల్లె ఆర్డీవో



రామలక్ష్మి కొల్లూరు మండల ఎమ్మార్వో, ఎంపిడివో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మండపాలు, పందిళ్లలలో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి


## అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు/పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకునే వారు సులభంగా అనుమతులు పొందేందుకు "సింగిల్ విండో" విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు https://ganeshutsav.net అనే వెబ్‌సైట్‌ను పోలీస్ శాఖ ప్రారంభించిందని పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఈ వెబ్‌సైట్ ద్వారా "సింగిల్ విండో" విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు పొందేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తుదారుడు పోలీస్ స్టేషన్లు లేదా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత పోలీస్ అధికారి స్వయంగా పందిరి/మండప స్థలాన్ని తనిఖీ చేస్తారన్నారు. నిబంధనల ప్రకారం ఉంటే QR కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (NOC) జారీ చేస్తారని ఎస్పీ తెలిపారు. "సింగిల్ విండో" విధానం ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందే విధానాన్ని



వివరిస్తూ జిల్లా ఎస్పీ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సింగిల్ విండో విధానంలో దరఖాస్తు చేసుకోను విధానము:https:/ /ganeshut sav.net అనే వెబ్సైట్ ను ఓపెన్ చేసి దరఖాస్తు దారుడు అతడి ఫోన్ నెంబర్ నమోదు చెయ్యాలి. నిర్ధారణ కోసం దరఖాస్తు దారుడు ఫోన్ నెంబర్ కు ఓ.టి.పి వస్తుంది, దానిని ఎంటర్ చెయ్యాలి. వెంటనే దరఖాస్తు పత్రం వస్తుంది. దరఖాస్తు పత్రంలో దరఖాస్తు దారుని పూర్తి పేరు, చిరునామా, ఆర్గనైజేషన్ పేరు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్/సర్కిల్/సబ్ డివిజన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం/పందిరి ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, నిమజ్జన ఊరేగింపు ఏ వాహనంలో నిర్వహిస్తారు తదితర వివరాలను పొందుపరిచి సబ్మిట్ చేయాలి. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు వెళ్తుంది. సంబంధిత పోలీస్ అధికారి పందిరి/మండప స్థలాన్ని తనిఖీ చేస్తారు. నిబంధనల ప్రకారం ఉంటే QR కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (NOC) జారీ చేస్తారు. నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలి. పోలీస్ వారు సందర్శన సమయంలో QR కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా పరమైన నియమ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని, పబ్లిక్ ప్రదేశాలలో అనుమతి లేకుండా వినాయక మండపాలు/పందిళ్లు ఏర్పాటు చేయవద్దని, సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు.

# పట్టణంలో పర్యటించిన మునిసిపల్ కమీషనర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల్లో మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి గురువారం ఉదయం పర్యటించారు. త్రవ్వ కాలువ వద్ద నిలిచిన మురుగు నీటి సమస్యను పరిశీలించిన ఆయన, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు నిర్వహిస్తున్న రోజువారీ పనితీరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులు క్రమశిక్షణతో పని చేసి, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గృహ సముదాయాల మధ్య నిల్వ నీటిలో యాంటీ లార్వా పిచికారీ చేసి, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేసి దోమల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో ఎక్కడా చెత్త పేరుకోకుండా చూసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. జమ్ములపాలెం రోడ్‌లోని డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న బయో మైనింగ్ పనులపై వివరాలు తెలుసుకున్నారు. పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంపై రాజీ పడకూడదని స్పష్టం చేసిన ఆయన, దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి జరిమానాలు విధించి, రోజువారీ నివేదికను తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సూర్యలంక రోడ్‌లోని "అన్న క్యాంటీన్" ను పరిశీలించిన కమిషనర్, టిఫిన్ చేసేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన్ సిబ్బందికి స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని



సూచించారు. తర్వాత వివేకానంద కాలనీలోని మునిసిపల్ పార్క్‌ను పరిశీలించిన ఆయన, సుందరీకరణ పనుల పురోగతిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.ఎస్.ఆర్. కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, శ్రీమతి సి.హెచ్.కరుణా, పురపాలక మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడి మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ రామాంజనేయులు విలేక రుల సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా మాట్లా డుతూ ఈనెల 27 నుండి వినాయక చవితిని పురస్కరిం చుకొని పంది ళ్లుకు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతులు తీసుకోవాలి. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వినాయక విగ్రహం కమిటీ సభ్యుల లిస్టు తప్పనిసరిగా పోలీస్ వారికి ఇవ్వాలని అన్నారు. మండపాల లైటింగ్ వైర్లకు అతుకులు గాని వైర్లు తీగలకు వెలాడదియటం చేయరాదు పందిళ్ళలో మైక్ పర్మిషన్ తీసుకోవాలి. మండపంలో ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు మైక్ పరిమిషన్. కమిటీ లిస్టులో ఉన్న సభ్యులు ఎవరో ఒకరు మండపం దగ్గర అనునిత్యం ఉండాలి.మండపాలలో విలువైన వస్తువులు పెట్టరాదు.వినాయకుడి నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకు వెళ్లరాదు. విగ్నేశ్వరుని మండపంలో ఎటువంటి గొడవలు జరగకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలి.నిమజ్జన సమయంలో రికార్డింగ్ డాన్సులు పెట్టరాదు.మండపాలలో ఇసుక, నీళ్లను అనునిత్యం ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.ఫైర్ విద్యుత్ శాఖ వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.ఆ వినాయకుని చల్లని చూపు జిల్లా ప్రజలు పై మనందరిపై ఉండాలని అన్నారు.బాపట్ల ప్రజలకు ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# క్షేత్రస్థాయిలోని అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై కే పి ఐ సి 95 శాతం వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టి కి తీసుకు వెళ్లారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర, జల శక్తి మిషన్, స్వామిత్వ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ప్రభుత్వ సేవలు–ప్రజాభిప్రాయంపై సి ఎస్ సమీక్షించారు. స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై స్పష్టమైన నివేదికలను పంపామని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయిలోని అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నంగాకుండా



పర్యవేక్షిస్తున్నామన్నారు. స్వామిత్వ సర్వే గ్రామాల్లో జరుగుతుందన్నారు. గ్రామ కంఠం ఆధారంగా సర్వే పక్కాగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గుంటుపల్లి తులసికుమారికి చైర్మన్ పదవి దక్కే ...



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం కు చైర్మన్ గా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారిని ప్రభుత్వం నియమించింది. గత అనేక సంవత్సరాలుగా తూర్పు సత్రంకు చైర్మన్ లేకపోవడంతో తూర్పు సత్రం అభివృద్ధి అటకెక్కింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దేగల రాజారావు చైర్మన్ గా వ్యవహరించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఎటువంటి కమిటీ నియమించలేదు. భవనాల నిర్మాణాలకు తాత్కాలిక కమిటీని నియమించి వదిలేశారు. జనసేన పార్టీ కోసం విశేష కృషి చేసిన తులసి కుమారికి ఈ పదవి దక్కడంపై జనసేన నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బాపట్లలో ఎంతో ప్రసిద్ధి చెందిన సత్రం తూర్పు సత్రం (పేరం గరుడాచలం నాయుడు సత్రం)కి చైర్మన్ గా కూటమి తరుపున రిటైడ్ ఎంఈఓ గుంటుపల్లి తులసికుమారిని శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నియమించారు. ఈ అవకాశ0 దక్కి0చిన0దుకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణుల తరుపున మన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు కి తులసి కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన శ్రీ పేరం గరుడాచలం నాయుడు విగ్రహాన్ని చీల్ రోడ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్న నేపథ్యంలో కమిటీ చైర్మన్గా తులసి కుమారిని నియమించడంతో తప్పనిసరిగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారని ఆశ భావాన్ని పలువురు నాయకులతో పాటు కాపు సేవా సంఘం నాయకులు ఆశిస్తున్నారు. దానితోపాటు తూర్పు సత్రం లో ఖాళీగా ఉన్న స్థలాన్ని షాపులు నిర్మించి సత్రంకు మరింత ఆదాయం వచ్చేలా నూతన చైర్మన్ పనిచేయాలని పలువురు కోరుతున్నారు.

# రెవిన్యూ పరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: అర్డీవో గ్లోరియా





రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి రెవిన్యూ పరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అర్డీవో గ్లోరియా అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ సేవల కోసం ప్రజలు చేసుకున్న అర్జీలను క్షుణంగా పరిశీలించి సంబంధిత వారితో మాట్లాడి అన్ని పత్రాలు సక్రమంగా ఉంటేనే ఆన్లైన్లో ఆమోదింపు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సిబ్బంది ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసేది లేదన్నారు. మండల పట్టణ పరిధిలో విఆర్వోలు ఎటువంటి వివాదాలు లేకుండా ప్రజలతో స్నేహపూర్వకంగా కలుపుకుపోతూ సేవలందించాలని ఏమైనా ఇబ్బందికర సమస్యలు ఉన్నప్పుడు తక్షణమే సిబ్బంది అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు తహసిల్దార్లు సమీక్ష సమావేశాలు పెట్టుకుని త్వరత గతన పనులు పూర్తి చేసుకునే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షాలీమా, రూరల్ సర్వేయర్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ కవర్ల ను పూర్తిగా అరికట్టాలి....



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: విధి నిర్వహణలో అధికారులను అడ్డగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్ల ను బాపట్లలో పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో వ్యాపారస్తులు అందరూ మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇప్పటికే బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వ్యాపారస్తులు అందరికీ పురపాలక సంఘం సూచనలు చేసిందని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించేందుకు జరుగుతున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే వందల టన్నుల నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వ్యాపారస్తులు అందరూ స్వచ్ఛందంగా సహకరించి నిషేధిత ప్లాస్టిక్ కవర్ల క్రయవిక్రయాలను నిలిపివేయాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. మున్సిపల్ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# దివ్యాంగుల సంఘం నాయకుడు చల్లా రామయ్య సెల్ టవరెక్కి హల్చల్








రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 21: అర్హత ఉన్న దివ్యాంగుల పెన్షన్లు అక్రమంగా తొలగించారని ఆరోపిస్తూ దివ్యాంగుల సంఘం నాయకుడు చల్లా రామయ్య సెల్ టవరెక్కి హల్చల్ చేశారు. దాదాపు 5 గంటల పాటు సెల్ టవర్ దిగకుండా నిరసన ప్రకటించారు. అధికారులు స్పష్టమైన హామీ ఇస్తే గాని కిందకు దిగే ప్రశ్న లేదని దివ్యాంగుల చల్లా రామయ్య చాలాసేపు హడావుడి చేశారు. దివ్యాంగుల సంఘం నాయకులు, అధికారులు అక్కడకు చేరుకున్న తర్వాత నచ్చజెప్పి అతన్ని కిందకు దించారు. బాపట్ల ప్రాంతంలో అర్హత ఉన్న దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేశారని ఆరోపిస్తూ దివ్యాంగుల సంఘం నాయకుడు రామయ్య బాపట్ల తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన ప్రకటించారు. ఉదయం 5:30 గంటలకు సెల్ టవర్ ఎక్కిన అతను 11: 20 నిమిషాలకు కిందకు దిగారు. ఐదు గంటలకు పైగా సెల్ టవర్ పైనుండే ఆయన నినాదాలు చేస్తూ నిరసన ప్రకటించారు. అర్హత ఉన్న దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేయటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 100% అర్హత ఉన్న వికలాంగులకు సైతం పెన్షన్లు తొలగించారని ఆరోపిస్తూ అనేకమంది తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. వీళ్ళ ఆందోళనకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ దివ్యాంగుల సంఘం నాయకుడు సెల్ టవర్ ఎక్కారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అనేకమంది నచ్చజెప్పినప్పటికీ కిందకు దిగనని భీష్మించుకు కూర్చున్న రామయ్య ఎట్టకేలకు కిందకు దిగారు. బాపట్ల అర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని, ఇందులో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అక్కడి దివ్యాంగులతో పేర్కొన్నారు. బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, పట్టణ, రూరల్ సీఐలు రాంబాబు, హరీష్, ఎస్సైలు విజయకుమార్, చంద్రావతి, బాపట్ల తాసిల్దార్ షేక్ షలీమా, సంఘటన స్థలానికి చేరుకొని దివ్యాంగులతో మాట్లాడారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున సంఘటన స్థలానికి చేరుకున్నారు. కిందకు దిగిన దివ్యాంగుల సంఘం నాయకుడిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇదే సందర్భంలో డిఎస్పి తో రామాంజనేయులు తో మాజీ మంత్రి వాదనకు దిగారు. దివ్యాంగుల సంఘం నాయకుడిని తాము తీసుకెళ్తామని పేర్కొన్నారు. డిఎస్పి రామాంజనేయులు మాట్లాడు తూ అతని ఆరోగ్య పరిస్థితి పరిశీలించి వైద్యం అందించిన తర్వాత తీసుకెళ్లాలని చెప్పారు. దిగిన వెంటనే దివ్యాంగుల సంఘం నాయకుడిని అంబులెన్స్ లో ఎక్కించేశారు. వైసిపి నాయకులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్, చేజర్ల నారాయణరెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు సంఘటన స్థలం వద్ద ఉన్నారు.


## ఏపీ కృష్ణ బలిజ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా..

# త్రిమూర్తులు ప్రమాణ స్వీకారం

## కష్టపడి పనిచేస్తే అందరికీ పార్టీలో గుర్తింపు .. త్రిమూర్తులు










భీమవరం)ఆగస్టు 21 : ఏపీ కృష్ణ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా గంటా త్రిమూర్తులు (భీమవరం టీడీపీ సీనియర్ నాయకులు) విజయవాడలోని గొల్లపూడి బీసీ సంక్షేమ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ అధికారి జేఎండి ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎవరైనా సరే పార్టీకి అంకితభావంతో కష్టపడి పని చేస్తే అందరికీ పార్టీలో ఎంతో గుర్తింపు ఉంటుందని, పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని త్రిమూర్తులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని, రానున్న కాలంలో ఆయన పాలన మరింత అద్భుతంగా ఉంటుందని, ప్రజలు ఎంతో ఆనందకరమైన జీవితాన్ని అనుభవిస్తారన్నారు. తనకు ఈ చైర్మన్ పదవి రావడానికి సిఫార్సు చేసిన తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ భీమవరం పట్టణ అధ్యక్షులు ముద్దుల రాము మాట్లాడుతూ సేవాతత్పరుడు పార్టీకి ఎనలేని సేవ చేసిన త్రిమూర్తులకు ఈ పదవి రావడంపై హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం త్రిమూర్తులు అధికార పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో చల్ల బోయిన గోవింద్, యలమంచిలి శ్రీను, మరపట్ల శ్యాంబాబు, కాపా అమర్ బాబు, వినాయక్, తోట వెంకటేశ్వరరావు, గొలగాని దుర్గారావు, అన్నం నాంచారయ్య, జే రాజు, జే దుర్గ, నేదునూరి గంగాధర్ తిలక్, మద్దుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటరమణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం..

## సేవా దృక్పథంతో మరింత మంది ముందుకు రావాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







తాడేపల్లిగూడెంఆగస్టు 21 : గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తాడేపల్లిగూడెం మండలం అలంపురంలోని శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాస్పిటల్ ను సందర్శించి, హాస్పిటల్ ద్వారా రోగులకు అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో వివిధ విభాగాలను, వైద్య పరికరాలను పరిశీలించి ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రోగులకు పళ్ళు పంపిణీ చేయడంతో పాటు, దివ్యాంగులు ప్రేమతో అందించిన గులాబీ పువ్వులను ఆప్యాయతతో పలకరిస్తూ తీసుకొని చిన్నారులను సంతోషపరిచారు. తొలుత జాతీయ రహదారికి ఆనుకుని ట్రస్ట్ నూతనంగా నిర్మించనున్న హాస్పిటల్ కొరకు కొనుగోలు చేసిన నాలుగు ఎకరాల విస్తీర్ణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఇంత పెద్ద ఎత్తున ఉచిత హాస్పిటల్ ను నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. చికిత్సకు ఇక్కడికి వచ్చిన ప్రజలను చూస్తేనే ట్రస్ట్ సేవలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ప్రజలకు వివిధ సేవలను అందించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్టు నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు ప్రజలకు మరింత సేవలందించేందుకు చక్కటి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఉచిత హాస్పిటల్ నిర్వాహకులు కొలనువాడ పెద్ద కృష్ణంరాజు, వారి కుమారుడు కె.వి.రాజు, తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, తహసిల్దార్ టి.రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

# నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న ఆశ కార్యకర్తలకు నెలకు 26,000 ఇవ్వాలి

## ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి డిమాండ్

భీమవరం.ఆగస్టు 21 :

ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత సమావేశం సిహెచ్ లక్ష్మీ అధ్యక్షతన స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి మాట్లాడారు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని వెంటనే కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలతో ఆశా కార్యకర్తలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు రోజు మహిళల హక్కుల కోసం మాట్లాడుతున్న మోడీ ఆశ రంగంలో పనిచేస్తున్న మహిళలు మహిళలుకాదా అని ప్రశ్నించ్చారు ఈ నెల 30న తణుకులో జరుగుతున్న ఆశ వర్కర్స్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు ఈ మహాసభలో జరిగిన మూడు సంవత్సరాలు ఉద్యమాల సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల రూపొందించుకుంటామని తెలిపారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు డి జ్యోతి ఎల్. కుమారి పి రాజేశ్వరి డి వరలక్ష్మి ఎన్ ప్రశాంతి ఎండి బేగం బి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



బి. వాసుదేవరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందజేయాలి



రాజానగరంఆగస్టు 21 : నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు రాజానగరం జనసేన పార్టీ కార్యాలయం నందు రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల ఎంపిడివో లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు..?? ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలన్నారు. 18 సంవత్సరాలు లోపు ఉన్న మానసిక వికలాంగత్వం (ఎమ్.ఆర్), మానసిక అనారోగ్యం (ఎమ్.ఐ) కేటగిరీల కింద తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీ చేసిన వారికి ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు నిలుపుదల చేయలేదని వారికి యధావిధిగా పెన్షన్ అందజేయబడుతుందని స్పష్టం చేసారు...పెన్షన్ తీసివేయబడిన లేదా అర్హులైన వారు కొత్తగా అప్లై చేసుకోవాలంటే ప్రతీ ఒక్కరూ సంబంధిత సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ఈ నెల అనగా ఆగష్టు 25 లోపు అప్లై లేదా రీ వెరిఫై చేయించుకోవచ్చని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# హైదరాబాద్ ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

## నో టెన్షన్, హాయిగా కూర్చొని ప్రయాణం..!




అమరావతి : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు సాగించే హైదరాబాద్ నగర ప్రజలకు నిజంగా ఇది తీపి కబురే. ఎందుకంటే త్వరలో బస్సుల్లో హాయిగా కూర్చొని ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం బస్సుల్లో రద్దీ విపరీతంగా ఉండగా.. రద్దీకి తగ్గట్లుగా కొత్త ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ యోచిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ కల్లా కొత్తగా 235 బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. %మమహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగటంతో కొన్ని బస్సుల్లో కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండటం లేదు. హైదరాబాద్ నగరంలో అయితే కూర్చోవటం దేవుడెరుగు.. కనీసం నిలబడే పరిస్థితి కూడా లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించి, ప్రజలకు పర్యావరణహిత రవాణాను అందించాలనే లక్ష్యంతో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచేందుకు టీజీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ఏడాది చివరికల్లా మరో 235 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్ల మీదకు తీసుకురావాలని గ్రేటర్ ఆర్టీసీ భావిస్తోంది. ప్రస్తుతం నగరంలో 265 ఎలక్ట్రిక్ బస్సులు వివిధ మార్గాల్లో నడుస్తున్నాయి. వీటిలో 80 శాతం ఆక్యుపెన్సీ నమోదవడం ఆర్టీసీకి ప్రోత్సాహకరంగా ఉంది. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో.. వాటికి అవసరమైన ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను కూడా ఆర్టీసీ విస్తరిస్తోంది. ప్రస్తుతం కంటోన్మెంట్, హెచ్‌సీయూ, మియాపూర్ డిపోల్లో ఛార్జింగ్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. తాజాగా.. రాణిగంజ్, హయత్‌నగర్ డిపోల్లో రూ. 9 కోట్లతో కొత్త ఛార్జింగ్ యూనిట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే హయత్‌నగర్ డిపో నుంచి 55 బస్సులు తిరుగుతుండగా.. అదనంగా మరో 55 బస్సులను కూడా ఇక్కడి నుంచే నడపాలని ఆర్టీసీ యోచిస్తోంది. రాణీగంజ్ డిపోలో పనులు పూర్తయిన తర్వాత అక్కడ 100 బస్సులను నడపాలని ప్రణాళికలు రూపొందించింది. భవిష్యత్తులో కూకట్‌పల్లిలో కూడా మరో ఛార్జింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది.

# మియాపూర్‌లో దారుణం..

## ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి, అసలేం జరిగింది..?




హైదరాబాద్: హైదరాబాద్ మియాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపింది. భార్య, భర్త, వారి చిన్నారి, అత్తామామలు మృతుల్లో ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు లేదా కుటుంబ కలహాలే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అసలు ఏం జరిగిందో తెలుసుకోవడానికి పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది. హైదరాబాద్ నగరం మియాపూర్ ప్రాంతంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతులను భార్య, భర్త, వారి రెండేళ్ల చిన్నారి, అత్త, మామలుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని, ఆర్థిక సమస్యలు లేదా కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులది కర్ణాటక రాష్ట్రంగా తెలిసింది. అనిల్, కవిత దంపతులు, వారి కూతురు రెండేళ్ల అప్పు, కవిత తల్లిదండ్రులు లక్ష్మమ్మ, వెంకటయ్య అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ ఏమైనా లభించిందా లేదా అనేది పోలీసులు వెల్లడించలేదు. ముందు చిన్నారిని చంపేసి ఆ తర్వాత వీరు విషం తీసుకొని చనిపోయి ఉండొచ్చునని భావిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. మృతుల పూర్తి వివరాలు, ఘటనకు గల కారణాలు పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు తర్వాత తెలియనున్నాయి. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై మృతుడు అనిల్ స్నేహితుడు మహ్మద్ మీడియాతో మాట్లాడాడు. బుధవారం సాయంత్రం తనకు కాల్ చేసి రూమ్ ఛేంజ్ చేస్తున్నట్లు చెప్పినట్లు వెల్లడించారు. తాను గురువారం ఉదయం వస్తానని చెప్పానని.. అంతలోనే ఈ విషాదం చోటు చేసుకుందని వాపోయాడు. మృతుడు అనిల్ స్వస్థలం అనంతపురం జిల్లాలోని ఓ మారుమూల గ్రామం కాగా.. అత్తమామ లక్ష్మమ్మ, వెంకటయ్యల స్వస్థలం కర్ణాటక అని చెప్పాడు. అసలేం జరిగిందో తెలియటం లేదని.. అందరితోనూ అనిల్ కలుపుగోలుగా ఉండేవాడని మహ్మద్ వెల్లడించాడు. తనకు తెలిసి కుటుంబంలో కలతలు, అప్పులు వంటివి ఏమీ లేవని తెలిపాడు. తాను అమీన్ గూడలో ఉంటానని.. అనిల్ కుటుంబం చనిపోయిన విషయం తనకు స్థానికుల ద్వారా తెలిసిందని వాపోయాడు.

# రూ.80 లక్షల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం.. తల్లిని చంపిన కొడుకు, ఎంత ఘోరం..!



హైదరాబాద్:నిజామాబాద్ జిల్లాలో ఒక హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. తాండూరు గ్రామంలో చాకలి జమున అనే మహిళను ఆమె కుమారుడు రాజు దారుణంగా హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లిని చంపిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రమాద బీమా డబ్బు కోసమే రాజు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసులు తెలిపారు. ఈ కేసును పోలీసులు తిరిగి దర్యాప్తు చేస్తున్నారు. ఈ లోకంలో తల్లి ప్రేమకు ఏదీ సాటి రాదు. తన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం తపిస్తుంది. రక్తమాంసాలను పంచి కంటికి రెప్పలా కాపాడుతుంది. పిల్లలపై ఈగ వాలినా తట్టుకోలేదు. కానీ నేటి సమాజంలో కొందరు పుత్రరత్నాలు తల్లి ప్రేమకు వెలకడుతున్నారు. వారి పట్ల నిర్దయగా ఉంటూ అనాథశ్రమాల్లో వదిలేస్తున్నారు. ఇంకొందరైతే వారిని కర్కషంగా కడతేరుస్తున్నారు. తాజాగా.. ఓ తల్లిని కన్నకొడుకే దారుణంగా కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాద బీమా సొమ్ము కోసం తల్లిని చంపేశాడో దుర్మార్గుడు. నిజామాబాద్ జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం తాండూరు గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తాండూరు గ్రామానికి చెందిన చాకలి జమున (46) అనే మహిళ గత జనవరి 9న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు ఆమె ప్రమాదవశాత్తు ఇంట్లో కిందపడి మరణించినట్లు కేసు నమోదు చేశారు. అయితే ఆరు నెలల తర్వాత ఆమె కుమారుడు చాకలి రాజు (28) మరో హత్యాయత్నం కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. విచారణలో భాగంగా.. పోలీసులు రాజును ప్రశ్నించగా తన తల్లి మరణానికి సంబంధించిన అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాజు ప్రవర్తన సరిగా లేదని, అది మార్చుకోవాలని తల్లి జమున పలుమార్లు అతడిని హెచ్చరించింది. తల్లి మాటలు వినని రాజు, ఆమెపై కోపాన్ని పెంచుకున్నాడు. ఇదే సమయంలో జమున పేరిట వివిధ బీమా సంస్థల్లో సుమారు రూ. 80 లక్షల ప్రమాద బీమా ఉందని తెలుసుకున్న రాజు ఆ డబ్బుపై ఆశ పెంచుకున్నాడు. తల్లి చనిపోతేనే ఆ సొమ్ము దక్కుతుందని భావించిన దుర్మార్గుడు.. జనవరి 9న జమున తలపై బండరాళ్లతో బలంగా కొట్టి చంపాడు. అప్పుడు అది ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా పోలీసులను నమ్మించాడు. తాజాగా హత్యాయత్నం కేసు విచారణ సమయంలో రాజు తన తల్లిని తానే బండరాళ్లతో కొట్టి చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నాడు. రాజు వాంగ్మూలంతో పోలీసులు జమున కేసును తిరిగి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన సమాజంలో మానవ సంబంధాలు ఎంతలా దిగజారాయో చూపిస్తోంది. డబ్బు, ఆస్తుల కోసం తల్లిదండ్రులను హత్య చేయడం వంటి నేరాలు పెరగడం ఆందోళన కలిగించే విషయం. తల్లిదండ్రుల ప్రేమకు ప్రతిఫలంగా ఇలాంటి దారుణాలు చేయడం మానవత్వానికే మచ్చ.

# ఏపీలో వారందరికి శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.25వేలు ఇస్తారు.. ఉచితంగానే



అమరావతి : ఏపీ ప్రభుత్వం చేనేత కార్మికులకు శుభవార్త తెలిపింది. 'నేతన్న భరోసా' పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. అర్హులైన నేతన్నలకు సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని, ఉచిత విద్యుత్ పథకం గురించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, కొత్త డిజైన్లను సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. వారికి రూ. 25వేల చొప్పున మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్ర సవిత కీలక ప్రకటన చేశారు. చేనేత కార్మికులకు సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, కొత్త డిజైన్లను సోషల్ మీడియాలో ప్రచారం చేయాలన్నారు. మంగళగిరిలోని చేనేత, జౌళి శాఖ కమిషనరేట్‌లో సమీక్షా సమావేశంలో ఆమె ఈ విషయాలు చెప్పారు. సమీక్షా సమావేశంలో కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. "వన్ డిస్ట్రిక్ %-% వన్ ప్రొడెక్ట్" కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులను గుర్తించినట్లు కమిషనర్ రేఖారాణి వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన నేతన్నలకు సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలన్నారు మంత్రి. గ్రామ స్థాయిలో ఉచిత విద్యుత్ గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి సవిత సూచించారు. చేనేత దుస్తులను కొత్త డిజైన్లతో తయారు చేసి, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని అన్నారు. దీనివల్ల వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతుందని ఆమె తెలిపారు. అంటే, ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక ఉత్పత్తిని గుర్తించి ప్రోత్సహిస్తున్నారని ఆమె తెలిపారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొత్త పథకాలు ప్రవేశపెట్టిందని.. ఈ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని మంత్రి సవిత అధికారులకు సూచించారు. చెప్పారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ. 4 వేల పెన్షన్ ఇస్తున్నామని, ఉచిత విద్యుత్ పథకం కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. అలాగే త్రిఫ్ట్ ఫండ్ నిధులు మంజూరు చేశామని.. జీఎస్టీలో 5 శాతం మినహాయింపు కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతన్న భరోసా పథకం కింద చేనేత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. ఈ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సవిత చేనేత, జౌళి శాఖాధికారులకు సూచించారు. దీని కోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్‌లు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోందన్నరు. కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని.. ఆలస్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే, వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ కింద మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. కేంద్రం ప్రకటించిన %హాణ్వూ% అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ కు 9 అవార్డులు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్రంలో చేనేత క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. చేనేతలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. మంత్రి సవిత 2025–26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చారో తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో రుణాలు అందేలా చూడాలని ఆమె అన్నారు. డిసెంబర్ నాటికి 70 శాతం ముద్ర రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి సవిత సూచించారు. జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లతో మాట్లాడాలని మంత్రి అన్నారు. రుణాలు ఇవ్వడంలో ఆలస్యం జరగకుండా చూడాలని చెప్పారు. రాష్ట్రంలో ఆప్కో షోరూమ్‌ల ద్వారా అమ్మకాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. గతేడాది రూ. 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయని, ఈసారి మరింత పెంచాలని అన్నారు. కస్టమర్లకు మంచి సేవలు అందించాలని, షోరూమ్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. కొత్త డిజైన్ల దుస్తులను ప్రదర్శించాలని, ముఖ్యంగా ఈ–కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలని చెప్పారు. చేనేత దుస్తులపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఎయిర్‌పోర్టుల్లోని ఆప్కో షోరూమ్‌లలో చేనేత దుస్తులతో పాటు హస్తకళా రూపాలను కూడా అమ్మాలని మంత్రి ఆదేశించారు. ఎయిర్‌పోర్టుల్లో ఉన్న ఆప్కో షోరూమ్‌లలో చేనేత దుస్తులతో పాటు హస్తకళా వస్తువులను కూడా అమ్మకానికి ఉంచాలని మంత్రి సవిత ఆదేశించారు.

# ఏపీలోని ఆ కులం ఎస్సీలోకి మార్పు.. కేంద్రానికి ప్రతిపాదనలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌ను నంద్యాల ఎంపీ శబరి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు గతంలో అసెంబ్లీ చేసిన తీర్మానాలను కేంద్రానికి గుర్తు చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుకు కేంద్రం సహాయం చేస్తుందని, ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఏపీలో ఆ కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది.. ఈ మేరకు కేంద్రం దగ్గరకు ప్రతిపాదన వెళ్లింది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌ను కలిశారు.. ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు.. బుధవారం పార్లమెంటులో మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గంలో ఈ కులం వారు ఎక్కువగా ఉన్నారని.. ఈ విషయాన్ని ఇదివరకే కేంద్రానికి తెలియజేశామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం, సాధికారతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని శబరికి సూచించానని కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ఎక్స్‌లో తెలిపారు. తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లినందుకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నేతలు నంద్యాల ఎంపీ శబరికి కృతజ్ఞతలు తెలిపారు. బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ విషయాన్ని నంద్యాల ఎంపీ శబరి గతంలో కూడా కేంద్రానికి విన్నవించారు.. తాజాగా



మరోసారి వినతిపత్రం అందజేశారు.. త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీల్లో చేర్చాలని 2019, 2023లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కానీ ఏపీ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం తెలియజేయలేదు. బేడ బుడగ జంగం కడు పేదరికంలో జీవనం సాగిస్తుందని.. ఈ వర్గం వారిని ఎస్సీల్లో చేర్చి న్యాయం చేయాలని ఎప్పటి నుంచో ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. అంతేకాదు ఏపీలో గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అసెంబ్లీలో బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీల్లో చేర్చాలని ఈ ఏడాది మార్చిలో తీర్మానం కూడా చేసింది. ఆ తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపారు. వీరిని బుడగ జంగం, బేడ జంగం అని పేర్లతో పిలుస్తారు.. వీరు సంచారజాతిగా ఉన్నారు. మరి కేంద్రం బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చడంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మరోవైపు విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుకు కేంద్రం సహాయం చేస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో దీని గురించి చర్చిస్తున్నామని ఆయన చెప్పారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. విశాఖను డేటా సిటీగా అభివృద్ధి చేస్తామని ఏపీ ప్రభుత్వం చెప్పిందని, దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయన్నారు. డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు చర్చల దశలో ఉందన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీనికి గూగుల్ యాంకర్ కంపెనీగా ఉండటానికి ఆసక్తి చూపుతోంది. ఈ ప్రాజెక్టులో ఎ ఐ, అడ్వాన్స్‌డ్ ఎ ఐ రీసెర్చి సెంటర్, డిజిటల్ స్కిల్లింగ్ వంటివి ఉంటాయి. అన్ని కుదరితే ఏపీకి త్వరలోనే కేంద్రం శుభవార్త చెబుతుందని భావిస్తున్నారు.

# ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. సికింద్రాబాద్ నుంచి వెళ్లే పలు రైళ్ల స్టేషన్స్ మారాయి.. ఆ లిస్ట్ ఇదిగో..


అమరావతి : అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీంతో పలు రైళ్లను అక్కడ నుంచి కాకుండా.. మిగతా స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి నుంచి చాలా వరకు ట్రైన్స్ నడుస్తున్నాయి. అక్కడ నుంచే ట్రైన్లను స్టార్ట్ చేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. దక్షిణ మధ్య రైల్వే అధికారులు పలు రైళ్లను ఇతర స్టేషన్ల నుండి నడిపేందుకు నిర్ణయించారు. ఈ నిర్ణయం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా.. నాంపల్లి (హైదరాబాద్), కాచిగూడ, చర్లపల్లి వంటి స్టేషన్ల నుండి రైళ్లను నడుపుతున్నారు. ఈ స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సికింద్రాబాద్‌పై ఒత్తిడిని తగ్గించాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు.అక్టోబర్ 20 నుంచి 26 వరకు ప్రయాణించాల్సిన కొన్ని రైళ్లను సికింద్రాబాద్‌కు బదులుగా ఇతర స్టేషన్ల నుంచి బయలుదేరేలా మార్పులు చేశారు. ఈ మార్పుల వల్ల ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకోవడానికి వీలుంటుంది. ఉదాహరణకు.. సికింద్రాబాద్–పోర్‌బందర్ రైలును ఉందానగర్ నుండి, సిద్దిపేట–సికింద్రాబాద్ రైలును మల్కాజిగిరి నుండి, పుణె–సికింద్రాబాద్ రైలును హైదరాబాద్ స్టేషన్ నుండి నడుపుతున్నారు. అలాగే.. చర్లపల్లి స్టేషన్ నుండి బయలుదేరే రైళ్ల జాబితాను కూడా అధికారులు విడుదల చేశారు.సికింద్రాబాద్ నుండి బయలుదేరి వివిధ ప్రాంతాలకు వెళ్లే అనేక రైళ్లను చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి నడిపేందుకు నిర్ణయించారు. ఈ రైళ్లలో మణుగూరు, రేపల్లె, సిల్చార్, దర్భంగా, యశ్వంత్ పూర్, అగర్తలా, ముజఫర్‌పూర్, సంత్రగచ్చి, దానాపూర్, రామేశ్వరం వంటి ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి. చర్లపల్లి వంటి కొత్త స్టేషన్లను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తులో రైల్వే నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ మార్పులు తాత్కాలికమే అయినప్పటికీ.. పునరాభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని రైల్వే శాఖ తెలియజేసింది.ఇప్పటికే చాలా వరు ట్రైన్స్ చర్లపల్లి స్టేషన్ నుంచి నడుపుతున్నారు. పైన చెప్పిన వాటిలో కూడా ఇప్పటికీ కంటిన్యూ అవుతున్నాయి. అయితే నాంపల్లి, కాచిగూడకు వెళ్లే వారి కంటే.. సిటీకి చాలా దూరంలో ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులకు సరిగ్గా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యాలు లేకపోవడంతో ట్రైన్ ఖర్చు కంటే కూడా స్టేషన్‌కు



వెళ్లేందుకు అయ్యే ప్రయాణ ఖర్చులు అధికంగా ఉంటున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. వీటిపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. భవిష్యత్‌లో కూడా కొన్ని రైళ్లను చర్లపల్లి నుంచే నడిపే అవకాశం ఉండటంతో.. సిటీలోని ప్రధాన ఏరియాల్లో నుంచి స్టేషన్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.


# నిరీక్షణకు తెరపడింది..

**తెలంగాణలో 9.50 లక్షల రైతులకు భారీ శుభవార్త అందింది..**




భూమి రిజిస్ట్రేషన్ అనేది ప్రతీ ఒక్కరికి అవసరం. ఒకవేళ అలా చేయకుంటే.. ఆ భూమి నాదే అని నిరూపించుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఒకప్పుడు ఇతరుల భూములు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు కేవలం కాగితాల మీదనే సంతకాలు చేసుకునే వారు. తర్వాత ఆ భూమిని సాగు చేసుకుంటూ వచ్చేవారు. రిజిస్ట్రేషన్ పత్రాలు మాత్రం ఉండేవి కావు. అలాంటి వారి కోసం గత ప్రభుత్వం సాదా బైనామాలను తీసుకొచ్చింది. ఇలా కాగితాల ద్వారా ఒప్పందం చేసుకున్న వారి భూములను కూడా రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు.ల్యాండ్ రిజిస్ట్రేషన్ అనేది ప్రతి ఒక్కరికీ చాలా అవసరం. ఒకవేళ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే.. ఆ భూమిపై హక్కులను నిరూపించుకోవడం చాలా కష్టం. ఒకప్పుడు.. ఇతరుల నుండి భూమిని కొనుగోలు చేసినప్పుడు లేదా విక్రయించినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పందాలు, సంతకాలు మాత్రమే చేసుకునేవారు. వీటిపై బ్యాంకులు లోన్స్ కూడా ఇచ్చేవి కావు.ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి అప్పటి ప్రభుత్వం సాదాబైనామా అవకాశాన్ని కల్పించింది. ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించడం ద్వారా ఎంతోమంది రైతులకు ఉపశమనం లభించింది. ఇదిలా ఉండగా.. తెలంగాణ హైకోర్టు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన స్టేను ఎత్తివేసింది.హైకోర్టు తాజా నిర్ణయంతో.. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దాదాపు తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఇప్పుడు మోక్షం లభించనుంది. గత ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో సాదాబైనామాలకు దరఖాస్తులను స్వీకరించింది. కానీ తర్వాత ఈ అంశంపై హైకోర్టు స్టే విధించింది. ఆర్.ఓ.ఆర్. చట్టంలో సాదాబైనామా అంశాన్ని చేర్చకపోవడంతో దరఖాస్తులు నిలిచిపోయాయి. ఇప్పుడు కోర్టు స్టే ఎత్తేయడంతో.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నీ పరిశీలించి.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి మార్గం సుగమమైంది. వారికి కూడా పాస్ పుస్తకాలు త్వరలో అందనున్నాయి.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, సాదాబైనామాలను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చింది. అయితే కోర్టు స్టే కారణంగా ఆ హామీని నెరవేర్చడంలో కొంత ఆలస్యం జరిగింది. ఇప్పుడు కోర్టు తీర్పుతో ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పవచ్చు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల సాదాబైనామాలను త్వరలోనే పరిష్కరిస్తామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారం కోసం ఈ చర్యలు ఎంతో తోడ్పడనున్నాయి. భూమికి సంబంధించి సరైన పత్రాలు లేని వారికి ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుంది. ఇక నుంచి భూమికి సంబంధించి అన్ని హక్కులను రిజిస్ట్రేషన్ ద్వారా పొందే అవకాశం ఉంటుంది.

# అయ్యో దేవుడా.. వేడి పాలతో ఊపిరాడక చిన్నారి మృతి.. అనంతపురం జిల్లాలో విషాదం



ఆ కుటుంబంలో చిన్నారి జననం ఎంతో సంతోషాన్ని నింపింది. బాబు రాకతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. నిత్యం చిరునవ్వులు చిందించే శర్వీత్ రెడ్డికి.. 15 నెలలకే నిండూ నూరేళ్లు నిండటం కన్నవారిని శోకస ంద్రంలోకి నెట్టింది. అభం శుభం తెలియని ఆ బాలుడిపై వేడిపాలు పడటంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక ఘటన అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో చోటు చేసుకుంది.గుత్తి కోటలోని పోస్టాఫీసు సమీపంలో నివసిస్తున్న ప్రతాపరెడ్డి దంపతులకు కవల పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరైన శర్వీత్‌రెడ్డికి పాలు తాగించాలని కుటుంబసభ్యులు వేడిచేసి, చల్లారడం కోసం గదిలో ఒక పాత్రలో ఉంచారు. ఈ క్రమంలో గదిలో ఆడుకుంటున్న చిన్నారి పాల పాత్ర దగ్గరకు పాక్కుంటూ వెళ్లి పాత్రను కదిలించాడు. దీంతో వేడిపాలు బాలుడిపై పడ్డాయి. ఆ వేడిపాలు నోరు, ముక్కులోకి వెళ్లడంతో ఊపిరాడక శర్వీత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. బాబు కోసం వారి రోదనలు అక్కడున్న వారందరినీ కలచివేసింది. ఈ దుర్ఘటన గురించి తెలుసుకున్న స్థానికులు, బంధువులు ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అభం శుభం తెలియని చిన్నారి మృతి ఆ ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నింపింది.

# అంగన్‌వాడీ చిన్నారులకు ఉదయం 100 మి.లీ పాలు.. అల్పాహారం కూడా..!

హైదరాబాద్: తెలంగాణలో అంగన్‌వాడీ పిల్లల కోసం త్వరలో అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. దీనివల్ల పిల్లల ఆరోగ్యం, హాజరు శాతం పెరుగుతాయని ఆమె తెలిపారు. హైదరాబాద్‌లోని 139 కేంద్రాల్లో అమలు చేయగా.. హాజరు 30 శాతం పెరిగిందని ఆమె చెప్పారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఇందిరమ్మ ఇళ్ల మాదిరిగానే ఉచితంగా ఇసుక ఇస్తామని, స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ హెల్పర్లకు, టీచర్లకు యూనిఫాంలు పంపిణీ చేయాలని కూడా ఆమె సూచించారు.రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లల కోసం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా పిల్లల ఆరోగ్యం, హాజరుశాతం రెండూ పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. బుధవారం ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ఈ విషయం చెప్పారు. ఈ సందర్భంగా టీజీ ఫుడ్స్ కార్యకలాపాలు, నూతన అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్యలక్ష్మి, మిషన్ వాత్సల్య వంటి పలు అంశాలపై ఆమె అధికారులతో చర్చించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో త్వరలోనే అల్పాహార పథకాన్ని



ప్రారంభిస్తామని, ఇప్పటికే హైదరాబాద్‌లోని 139 కేంద్రాల్లో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేశామని తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా పిల్లల హాజరు 30 శాతం పెరిగిందని ఆమె వివరించారు. అంగన్ వాడీలోని ప్రతీ చిన్నారికి ఉదయం 100మి.లీ పాలు సరఫరా చేసే ఆలోచన ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల తరహాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు కూడా ఉచిత ఇసుక సరఫరా చేస్తామని.. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రస్తుతం తొమ్మిది వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ ఉన్నాయని, మరో ఐదు నిర్మాణం జరుగుతున్నాయని, వాటిలో మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె చెప్పారు.టీజీ ఫుడ్స్‌లోని యంత్రాలపై సేఫ్టీ ఆడిట్ తప్పనిసరిగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కొత్తగా రూపొందించిన బాలామృతం, బ్రేక్‌ఫాస్ట్ పౌడర్‌లను ఆమె స్వయంగా పరిశీలించారు. చిన్నారులకు మరింత రుచికరంగా ఉండేలా ఉత్పత్తులను మెరుగుపరచాలని, చక్కెర కంటెంట్‌ను తగ్గించి పాల కంటెంట్‌ను పెంచాలని ఆమె సూచించారు. ప్రస్తుతం నెలకు 2,600 మెట్రిక్ టన్నుల బాలామృతం ఉత్పత్తి అవుతోందని, పరిశ్రమ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. లక్షలాది మంది చిన్నారులు, తల్లుల జీవితాలతో ముడిపడిన ఈ అంశంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేదని ఆమె స్పష్టం చేశారు.తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు యూనిఫాంలు, పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ఎక్కడా నాణ్యత తగ్గకుండా చూసుకోవాలని, బాధ్యతతో పనిచేయాలని మంత్రి ఉద్యోగులకు సూచించారు. యూనియన్ల పేరుతో విధులకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు, టీజీ ఫుడ్స్ ఛైర్మన్ ఎం.ఏ. ఫహీం, కార్యదర్శి అనితా రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరుకు బుల్లెట్ ట్రైన్లు.. గంటకు 350 కి.మీ స్పీడ్‌తో, జస్ట్ 3 గంటల్లో చేరుకోవచ్చు..!

హైదరాబాద్: హైదరాబాద్‌ను ముంబై, చెన్నై, బెంగళూరులతో అనుసంధానిస్తూ హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ల నిర్మాణం వేగవంతం అయింది. ఇప్పటికే ముంబై కారిడార్ నివేదిక రైల్వే బోర్డుకు చేరగా.. మిగిలిన రెండు మార్గాల సర్వేలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి. తెలంగాణలో 580 కి.మీ మేర ఈ కారిడార్లు ఉండనున్నాయి.విశ్వనగరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ముంబయి, చెన్నై, బెంగళూరులతో అనుసంధానించేందుకు హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ల నిర్మాణం ఊపందుకుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఈ నగరాలకు మూడు గంటల్లోనే చేరుకునే అవకాశం కలుగనుంది హైదరాబాద్–ముంబయి హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ఇప్పటికే రైల్వే బోర్డుకు చేరింది. ఈ మార్గం గంటకు గరిష్టంగా 350 కి.మీ.. సగటున 250 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందించారు. ఈ కారిడార్‌లో మొత్తం 11 స్టేషన్లు ఉంటాయి. ఇందులో తెలంగాణ పరిధిలో సుమారు 170 కి.మీ దూరం ఉంటుంది, ఇందులో హైదరాబాద్, జహీరాబాద్‌లలో రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగానే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది.ఇక హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరులకు రెండు వేర్వేరు హైస్పీడ్ రైలు కారిడార్ల తుది సర్వే పనులు జరుగుతున్నాయి. వీటి మొత్తం దూరం తెలంగాణలో 580 కి.మీ. ఉంటుందని అంచనా. రైల్వే అనుబంధ సంస్థ 'రైట్స్' ఈ ప్రాజెక్టుల కోసం ప్రాథమిక అలైన్‌మెంట్‌లను రూపొందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోనున్నారు. హైదరాబాద్–చెన్నై మార్గానికి సంబంధించి కాజీపేట, నల్గొండ మీదుగా ఉన్న పాత మార్గాలను, హెన్‌ఎచ్ 65 జాతీయ రహదారిని కూడా పరిశీలిస్తున్నారు. అత్యంత అనుకూలమైన మార్గాన్ని ఎంచుకునేందుకు అధ్యయనం జరుగుతోంది.ఈ బుల్లెట్ రైలు మార్గాలను పాత రైలు మార్గాలకు సంబంధం లేకుండా పూర్తిగా కొత్తగా, గ్రీన్‌ఫీల్డ్ పద్ధతిలో నిర్మిస్తారు. వీటిపై కేవలం బుల్లెట్ రైళ్లు మాత్రమే నడుస్తాయి. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరులకు రైలు ప్రయాణం సుమారు 12–13 గంటలు పడుతోంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా.. ఈ



కారిడార్లు ఏపీలోని కర్నూలు, విజయవాడ, గుంటూరు వంటి నగరాలకు కూడా ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి. వ్యాపారం, విద్య, ఐటీ రంగాల వృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదం చేస్తాయని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ పాత్ర మరింత కీలకమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆకాశానికి భూముల ధరలు.. అక్కడ ఎకరా రూ.70 కోట్లు


హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ రికార్డులతో దుమ్మురేపుతోంది. కేపీహెచ్‌బీలో ఎకరా ఏకంగా 70 కోట్లు పలికింది. హౌసింగ్ బోర్డు వేలం నిర్వహించగా.. ప్రముఖ సంస్థలు పోటీపడి మరీ ఈ స్థలాన్ని దక్కించుకున్నాయి. గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎకరా రూ. 70 కోట్ల చొప్పున మొత్తం 7 ఎకరాల 33 గుంటల స్థలాన్ని రూ. 547 కోట్లకు దక్కించుకుంది. %హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టించింది. నగరంలో స్థలాలకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను మరోసారి నిరూపించింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (%ఖ్రూఎదీ%) కాలనీలోని ఒక స్థలానికి ఎకరాకు ఏకంగా రూ. 70 కోట్లు పలికి, రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. హైటెక్ సిటీకి సమీపంలో ప్రముఖ బహుళ అంతస్తుల భవనాల మధ్య ఉన్న కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లో 7 ఎకరాల 33 గుంటల స్థలాన్ని తెలంగాణ హౌసింగ్ బోర్డు బుధవారం (ఆగస్టు 20న) ఈ–వేలం నిర్వహించింది.ఈ స్థలానికి కనీస ధరను ఎకరాకు రూ. 40 కోట్లుగా నిర్ణయించారు. గోద్రెజ్ ప్రాపర్టీస్, అరబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ వంటి ప్రముఖ సంస్థలు ఈ వేలంలో పాల్గొన్నాయి. 46 సార్లు ధరను పెంచుతూ హోరాహోరీగా పోటీపడగా.. చివరకు గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎకరాకు రూ. 70 కోట్ల




చొప్పున మొత్తం రూ. 547 కోట్లకు ఈ స్థలాన్ని దక్కించుకుంది. ఈ ఆదాయాన్ని పేద, మధ్యతరగతి ప్రజల గృహనిర్మాణ పథకాలకు వినియోగిస్తామని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ తెలిపారు.హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గణనీయంగా పుంజుకుంది. గతంలో జరిగిన కొన్ని కీలకమైన వేలాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కోకాపేటలో జరిగిన భూముల వేలంలో ఎకరాకు రూ. 100 కోట్లకు పైగా ధర పలికింది. అలాగే, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా భూములకు రికార్డు స్థాయి ధరలు నమోదయ్యాయి. ఈ పరిణామాలు నగరంలో ఐటీ, వాణిజ్య కార్యకలాపాల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను సూచిస్తున్నాయి.'రాజీవ్ స్వగృహ' కార్పొరేషన్‌కు చెందిన అసంపూర్తిగా ఉన్న భవనాలను హౌసింగ్ బోర్డు విక్రయించింది. ఈ లాటరీ ద్వారా ప్రభుత్వానికి మరో రూ. 70.11 కోట్లు ఆదాయం లభించింది. పోచారం టౌన్‌షిప్‌లోని రెండు టవర్లలోని 194 ఫ్లాట్లను, గాజులరామారంలోని ఒక టవర్‌లో 112 ఫ్లాట్లను లాటరీ ద్వారా కేటాయించారు. ఈ ప్రాజెక్టులు ఉద్యోగుల సంఘాలు, ట్రస్టులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఈ రెండు వేలంపాటల ద్వారా హౌసింగ్ బోర్డుకు పెద్ద మొత్తంలో నిధులు సమకూరాయి. ఈ నిధులను రాష్ట్రంలోని ప్రజల గృహ అవసరాలను తీర్చడానికి ఉపయోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ రికార్డు ధరలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి నిరూపించాయి.

# Sri Aurobindo's ideals in the age of Artificial Intelligence

The machines have learned to dream. They can paint in Monet's hues before breakfast, sing like Kishore Kumar, and draft legal briefs by nightfall. Artificial Intelligence dazzles with feats that would have been science fiction a decade ago. Yet the brighter their intelligence burns, the dimmer the human flame of meaning seems to grow. This is the paradox of our era: technological power accelerating at unprecedented speed, while our sense of purpose falters.Ray Kurzweil, herald of the Singularity, charts humanity's arc from stone tools to a future where, by 2045, non-biological intelligence eclipses all human minds. His timeline predicts artificial general intelligence by 2029, brain-cloud fusion in the 2030s, and lifespans approaching a millennium. Kurzweil speaks in quasi — spiritual tones of the Universe "waking up," yet his path is entirely material: faster chips, denser data, sharper scans, until mind and machine converge. In his vision, transcendence is engineered, immortality uploaded, creativity distilled into code — a dream intoxicating for engineers, because here, existence itself can be debugged. A century before Kurzweil, Sri Aurobindo drew a different map. A revolutionary turned yogi with a Cambridge mind and poet's voice, he recognised the mind's vast potential but did not equate intelligence with evolution's end. For him, the next leap was the supramental consciousness: a luminous awareness that knows without division, loves without calculation, and creates without exhaustion. While Kurzweil measures ascent in computational throughput, Aurobindo measures it in depth and breadth of consciousness. One seeks transcendence through augmentation; the other through awakening. The distinction is not incremental but fundamental. Modern neuroscience reinforces this gap. Anil Seth emphasises that consciousness is a biological property shaped over millions of years, not a guaranteed byproduct of computation. AI can be brilliant yet never conscious, just as a simple organism may experience subjectivity without high intelligence. Intelligence is a faculty of doing; consciousness is a state of being. The "hard problem" of consciousness cannot be solved with faster processors or larger datasets.For Aurobindo, evolution is unfinished. The next stage is spiritual, not mechanical or genetic. "The end of evolution," he asserts, "is not the perfection of matter or mind, but the emergence of the supramental consciousness." This mode of being integrates knowledge, will, and creativity, harmonising inner and outer life. Humanity could wield technologies without being enslaved by them. His warning resonates today: intelligence without consciousness is a half-built bridge over a bottomless abyss.AI is now spilling into arts once considered uniquely human — music, literature, painting. Yet these feats are pattern recognition, not self-aware creation. As Aurobindo argued, the mind analyses; consciousness integrates and liberates. Beyond ethics, these applications expose legal gaps in ownership, liability, and consent. Western capitals respond with lawsuits; the EU flexes regulation; Beijing exercises preemptive control. All are material solutions — technical fixes — but they miss the evolution Aurobindo insisted upon. Without consciousness, every corrective measure merely redistributes symptoms. India stands at a crossroads. With its moon rover, vibrant startups, and national AI mission, the country can compete technologically. But Aurobindo's vision suggests a higher calling: moral and spiritual guidance when machines outrun conscience. Leadership in AI need not mean dominating chip foundries; it can mean setting ethical, philosophical, and legal boundaries that shape human destiny.Thinkers such as Iain McGilchrist highlight that understanding — embedded in the human body and mortality — is distinct from information processing. AI can simulate knowledge and ethics, but cannot experience loss, mortality, or love. Rajiv Malhotra warns against confusing simulation with reality: a silicon mind is a copy, not consciousness itself. Yuval Harari's "Dataism" reduces life to algorithms, erasing individuality; Aurobindo counters that data is raw marble, consciousness the sculptor. The struggle between consciousness and code will define civilisations. Economically, AI concentrates power; politically, it frames global thought; personally, it risks eroding judgment and agency. India's path is not to out-build the West or out — surveil the East, but to out-



guide both, rooted in Dharma, Nyaya, and Lokasangraha. Digital public goods, from UPI to the Open Network for Digital Commerce, hint at inclusive, principled governance, a foundation for AI ethics.Kurzweil's Singularity seeks mind-machine fusion. Aurobindo's seeks mind-self fusion. One is coded transcendence; the other, awakened. Consciousness is the operating system for intelligence; without it, even the most sophisticated algorithms are unstable. Policy, law, and design must amplify human creativity, not reduce it to algorithmic obedience.The choice is stark: let AI amplify our lowest instincts, or harness it for the highest possibilities. For India, the challenge is historic: to ensure that, even in a world of machine brilliance, humans remain conscious. The West delivers machines; the East, if mindful, can give the world meaning. In the age of AI, the question is not whether machines will awaken — but whether we will.Manoj Sinha is Principal, Aryabhatta College, University of Delhi & Ramanand Sharma is Assistant Professor, Aryabhatta College, University of Delhi

# Trump and His Tariff Dance

Donald Trump holds the world to ransom with his tariff threats that he is using to browbeat nations to further his political and economic agenda. However, in the long run it would be a self goal as his core votaries may cheer now but they would be the worst sufferers Evidently, Donald Trump, as President of the USA, is performing a rather comical dance of tariff for the benefit of his American audience. In the very initial days of his second presidency, he did display flashes of social memory from the days of his German origin. Some history is instructive here.Adolf Hitler, the Nazi dictator of Germany had taken over Czechoslovakia by calling its prime minister Emile Hacha to his chancellery in Berlin, and by threatening him and his country's security, drove him to collapse. The old man, to save his country from destruction, surrendered to Germany. But no sooner than the stricken prime minister returned to Prague, he jumped out of the fourth floor to end his life. The shame of surrendering to the Nazis had been too much to bear.Austria too was taken over without pulling a trigger. Its chancellor was most unhappy, but the majority of the people were rather pleased at this union called Anschluss. One also cannot forget the forcible incorporation of Sudetenland, the western part of Czechoslovakia. This happened with the blessings of the British and French governments, in a sellout that was advertised as "preserving peace in our time".Immediately upon assuming office for the second time in January 2025, President Trump asked Denmark, a Western country and NATO ally, to simply hand over Greenland, which is Denmark's territory, without a murmur. What was even more audacious was to ask the Canadian government to make the country join the US as its 51th state (the Pacific Ocean island territory of Hawaii having been the 50th to do).The President's new style of different tariffs for different countries seems to depend upon the mood of the White House. Whatever the merits of this new style, it has certainly helped him keep the World Trade Organization (WTO) out of the American window.The "new style" has also gold plated itself with an aircraft, which has come as a dowry from Qatar to Washington DC.While the going was good during the initial years of World War II, virtually everyone in Deutschland, including many Feld Marshals, were dazzled by the magic wand of the Fuhrer, whose moves resulted in victory after victory on the battlefield.How an educated and advanced German population fell to the magic of a leader who rose from being a mere private to only a corporal during the four years of the First World War, was a mystery.One hopes that similarly, a lesson from World War Two is not being forgotten again, by the educated and affluent American nation.Though success is an intoxicating drug, the intoxication disappears with failure. It is difficult to predict what will eventually happen in the "new style" being played out in the USA, although the



American culture is more akin to the Anglo-Saxon temperament. Therefore, one can only wait, watch and see.As someone who was brought up by an American-educated father (he studied in Boston in the late 1920s), I would be much less hasty in judging the drama currently being played out in America, for three very conscious reasons. One, as a banker of the invaluable dollar, the USA must consider sobriety as the soul of responsibility. The current style of its current President and the acolytes around him appears not only unconventional, but also unsustainable for long.Two, in order to command faith, the world's most powerful country must be consistent, for decades if not centuries. Three, as the only power to have used the atom bomb, the USA must now ensure that it does not frighten the dominantly non-nuclear world.During the recently concluded conflict between Israel and Iran in West Asia, American bombers bombed Iranian nuclear facilities. Many Iranians were for their part, really apprehensive: what would the Pentagon do in case an Iranian weapon fired in retaliation hurt the USA somewhere?All in all, binding faith in a country's ethnics and good-will should behove a leader of a nation, and especially a nation like the USA. What Pakistan or North Korea can get away is something the USA can ill-afford.In this context, President Franklin Delano Roosevelt's conduct during the years of his presidency, particularly during the Second World War, is shining enough for his successors to follow.The imposition of punishment and penalties may satisfy one's immediate constituency, but what would be the effect on the world audience is a question. By US volumes of trade, imports and exports from India would be comparably smaller; so, would be the gain and losses.Why risk and throw away all the praises showered on Prime Minister Narendra Modi all these years by trying to earn a comparatively small sum of dollars? Moreover, Indians are one-fifth of the world's people.The Indian economy today is not what it was during the times of Jawaharlal Nehru and Indira Gandhi. We are now the world's fourth largest economy and are contributing close to 18 per cent to global economic growth annually, while the USA's contribution at 11 per cent, is actually lower than India's! Surely, this reality should be sobering enough for this tariff-happy. President to pause and think.

# Frank Caprio, Netizens Favourite Court Room Judge, Dies At 88

Frank Caprio never fit the mold of a stern courtroom judge. Instead of a gavel that silenced, he carried a voice that comforted. Known to millions around the world as "America's nicest judge," Caprio passed away at 88 after a long fight with pancreatic cancer.For decades, Caprio presided over the Providence Municipal Court, where parking tickets and minor violations became lessons in empathy. He listened to single parents struggling with bills, immigrants trying to make ends meet, and children nervous about standing before a judge. More often than not, he sent them home with encouragement instead of punishment.His courtroom became the stage for Caught in Providence, a modest local show that unexpectedly exploded into a viral hit. Clips of Caprio joking with kids, forgiving grieving mothers, and handing down gentle wisdom raced across TikTok, YouTube, and Facebook, amassing more than a billion views. People didn't just see a judge-they saw a man who understood.Born in 1936 in Providence to an Italian-American family, Caprio never forgot his roots. He often said his humble upbringing shaped the way he viewed justice-not as a hammer, but as a hand extended to help.In one of his final messages, recorded from his hospital bed, Caprio asked for prayers. Even then, his words carried the same humility that made him beloved both in and out of the courtroom.His passing leaves a quiet but profound reminder: fairness doesn't have to be cold, and the law, when touched with humanity, can bring people closer instead of pushing them away.



## Amid Trump Tariffs, Jaishankar Urges Stronger India-Russia Trade

Amid the Trump administration imposing a 50% tariff on India for buying Russian oil, External Affairs Minister S Jaishankar has urged Moscow to deepen its trade relations with India.Jaishankar has cited India's economic growth and initiatives like 'Make in India' as opportunities for Russian businesses to engage more actively with Indian counterparts.He emphasised the need for reliable resources due to India's expanding economy, which has a GDP exceeding USD 4 trillion and is growing at 7%. He pointed out that assured supplies of essential products such as fertilisers, chemicals, and machinery are crucial. Additionally, India's burgeoning infrastructure presents business prospects for enterprises with proven track records."An India with a GDP of USD 4 trillion plus growing at 7% for the foreseeable future has an obvious need for large resources from dependable sources. In some cases, it could be assured supplies of essential products, fertiliser, chemicals, and machinery, being good examples. Its rapidly growing infrastructure offers business openings to enterprises with an established track record in their own country," ANI quoted Jaishankar as saying.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of All

"The 'Make in India' and other such initiatives have opened up new windows for foreign businesses. The modernisation and the urbanisation of India generate their own demands, flowing from shifts in consumption and lifestyle. Each of these dimensions represent an invitation for Russian companies to engage more intensively with their Indian counterparts. Our endeavour is to encourage them to rise to that challenge," he added.

Strengthening Economic Ties

The minister noted that while India and Russia have maintained one of the steadiest relationships among major nations, this hasn't automatically led to significant economic cooperation. He stressed the importance of diversifying and balancing trade between the two countries to sustain existing levels and achieve higher trade targets.Jaishankar called for more "strenuous efforts" to diversify trade between India and Russia. Despite recent growth in trade volume, the trade basket remains limited, and the deficit has increased. He believes that enhancing economic cooperation is essential for reaching higher trade goals.

Encouraging Investments and Collaborations

The minister expressed India's readiness to explore investments, joint ventures, and other forms of collaboration with Russia. He stated that both nations can significantly contribute to each other's growth and development. The aim is to create conditions conducive to economic activities through government guidance."It is reasonably evident that there is much that India and Russia can do for each other in promoting growth and accelerating development," Jaishankar said. He added that a strong economic component is vital for an enduring strategic partnership between the two countries.

Free Trade Agreement Developments

India has signed Terms of Reference (ToR) for a Free Trade Agreement with the Eurasian Economic Union. Jaishankar believes this will make a significant difference once concluded. Discussions also included motivating joint ventures in key areas where demand exists and initiatives involving substantial investments.He mentioned ongoing efforts in skilling and mobility endeavours, which are gaining momentum. The desire to improve connectivity through multiple options was also expressed during discussions.The minister concluded by stating that businesses need to step forward confidently while ensuring close collaboration between government discussions and business planning. This approach aims to foster stronger economic ties between India and Russia amidst changing global trade dynamics.

## Rajesh Khimji, Who Attacked Delhi CM Rekha Gupta, Sent To 5 Days Custody




Rajesh Khimji, accused of attacking Delhi Chief Minister Rekha Gupta, has been placed in police custody for five days. The incident occurred during a public hearing event. On August 20, 2025, the Delhi police confirmed the remand and registered a case under section 109(1) of the Bharatiya Nyaya Sanhita (BNS), which pertains to attempted murder, carrying a potential sentence of ten years imprisonment and a fine.The accused was taken to Civil Lines Police Station on the same day. The Intelligence Bureau (IB) and Special Cell team conducted an interrogation with Khimji. According to police reports, Rajesh Khimji arrived in Delhi from Rajkot by train on August 19, 2025. He stayed at Gujarati Bhavan in Civil Lines upon his arrival.CCTV footage from Chief Minister Gupta's residence in Shalimar Bagh revealed that Khimji allegedly conducted reconnaissance before the attack. The video shows him making a video of the location and planning the attack meticulously. This footage has been handed over to the police for further investigation.The Delhi Chief Minister's Office stated, "It is seen in the footage that the attacker did a recce of the Chief Minister's residence, made a video of the place and attempted to attack in a planned manner. This video has been handed over to the police, and an intensive investigation is going on in this regard."Following the attack, CM Gupta expressed her shock but assured everyone that she is feeling better now. She described the assault as a cowardly attempt against her efforts for Delhi's welfare. In a post shared on X, she wrote in Hindi about how this attack was not just against her but also against their commitment to serve Delhi."The attack on me during this morning's public hearing was not just an attack on me, but a cowardly attempt on our resolve to serve Delhi and work for the welfare of the people," she stated. She also requested her well-wishers not to worry or visit her unnecessarily.The Chief Minister expressed deep gratitude towards those who sent their love and blessings after the incident. Her post included words of thanks: "I express my heartfelt gratitude for your immense love, blessings, and good wishes." The investigation into this matter continues as authorities seek more information.


## INDIA Bloc VP Candidate B Sudershan Reddy Files Nomination; Sonia Gandhi Proposes His Documents

Justice (Retd) B Sudershan Reddy, the Opposition's Vice-Presidential candidate, is set to submit his nomination papers at 11:30 AM. The Vice President of India election is scheduled for September 9. Reddy, a former Supreme Court judge, was recently announced as the joint Opposition candidate. He will compete against NDA's CP Radhakrishnan in this election.Senior leaders from various Opposition parties are expected to accompany Reddy during the nomination process in Parliament. Congress President Mallikarjun Kharge announced Reddy's candidacy for the INDIA bloc, highlighting that he embodies the values that were pivotal during India's Freedom Movement and are foundational to the country's Constitution and Democracy.The choice of B. Sudershan Reddy as the Vice Presidential candidate by the INDIA alliance has been well-received by Opposition leaders. They view it as an ideological contest against the BJP's RSS-backed nominee. DMK's Kanimozhi remarked that merely fielding a Tamil Nadu candidate does not demonstrate BJP's commitment to the state or its values.Congress MP K Suresh praised Reddy's impressive track record and deemed him suitable for the Vice Presidential role.



Samajwadi Party's Dharmendra Yadav described this election as a battle to "save the Constitution." DMK's T Siva mentioned that this decision was made collectively after careful deliberation.Balkrishna Sudershan Reddy has served as a Supreme Court judge and was Goa's first Lokayukta. CPI leader P Sandosh referred to him as an "eminent jurist," noting that his judgments resonate with democratic principles. His selection reflects a strategic move by the Opposition to challenge BJP ideologically.The announcement of Reddy's candidacy was made on Tuesday by Kharge, who emphasized Reddy's dedication to social, economic, and political justice. Kharge described him as a "consistent and courageous champion" of these causes.







## "సర్పంచ్ సాబ్" రివేంజ్ మోడ్? వీడియో కలకలం!



ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు ఎంపికపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ సారి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తూ స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ జట్టులో చోటు కోల్పోయాడు. శ్రేయస్ స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం లభించడంతో శ్రేయస్ భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీసీసీఐ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన వెంటనే శ్రేయస్ అయ్యర్ మొదటిసారి స్పందించిన వీడియో సోషల్ మీడియాలో కలకలం సృష్టించింది.భారత జట్టు ప్రకటన వెలువడిన ఒకరోజు తర్వాత.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టు తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. "సర్పంచ్ సాబ్" అనే సరదా క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియోలో శ్రేయస్ అయ్యర్ ముఖంలో నిరాశ, ఆందోళన కనిపిస్తున్నాయని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కేవలం ఒక వీడియో మాత్రమే అయినా, ఈ పరిస్థితిపై శ్రేయస్ అయ్యర్ ఎంత నిరాశగా ఉన్నాడో తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.శ్రేయస్ అయ్యర్ ఇటీవల జరిగిన ఐపీఎల్ 2025లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. శ్రేయస్ పంజాబ్ కింగ్స్‌ను రెండోసారి ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో 175.07 స్ట్రైక్ రేట్‌తో 600లకు పైగా పరుగులు చేశాడు. అయినప్పటికీ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంతో సెలెక్టర్ల నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఐపీఎల్‌లో ఇంత అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా ఛాన్స్ దక్కకపోతే, ఇక ఎప్పుడు అవకాశం ఇస్తారని అభిమానులు ప్రశ్నిస్తున్నారు.సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగర్కర్ మాత్రం ఈ నిర్ణయాన్ని సమర్థించుకుంటూ మాట్లాడారు. "ప్రస్తుతానికి శ్రేయస్‌కు జట్టులో స్థానం లేదు. ఎవరి స్థానంలో అతన్ని ఎంపిక చేస్తామో చెప్పడం కష్టం. ఇది అతని తప్పు కాదు, మా తప్పు కూడా కాదు. ప్రస్తుతం ఉన్న 15 మంది ఆటగాళ్లలో అతనికి స్థానం దక్కలేదు. అతను తన అవకాశం కోసం వేచి చూడాలి" అని పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా డిసెంబర్ 2023లో ఒక టీ20 మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 30.66 సగటు, 136.12 స్ట్రైక్ రేట్‌తో అతను నిలకడైన ప్రదర్శన కనబరిచాడు. అయితే, ప్రస్తుతం భారత జట్టు మిడిలార్డర్‌లో పోటీ చాలా ఎక్కువగా ఉంది. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ వంటి స్టార్ ప్లేయర్స్ తమ స్థానాలను ఖరారు చేసుకున్నారు.


## ఆసియా కప్ గెలిస్తే చాలు.. ప్రపంచ కప్ మనకెందుకులే!



ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు ఎంపికపై మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత జట్టుతో ఆసియా కప్ గెలవచ్చేమో గానీ.. ప్రపంచ కప్ గెలవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.తన యూట్యూబ్ ఛానెల్‌లో కృష్ణమాచారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఈ జట్టుతో మనం ఆసియా కప్ టైటిల్ గెలవగలం, కానీ ఈ జట్టుతో ప్రపంచ కప్ గెలవగలమని నేను అనుకోవడం లేదు. ప్రపంచ కప్‌కు ఇంకా ఆరు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ జట్టుతో మనం ప్రపంచ కప్‌కు వెళ్లాలనుకుంటున్నామా? ఇవేనా మన ప్రపంచ కప్ సన్నాహాలు?" అని ఆయన ప్రశ్నించారు.అలాగే రింకూ సింగ్, శివం దూబే, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్లు ఎలా జట్టులోకి వచ్చారో తనకు అర్థం కావడం లేదని శ్రీకాంత్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అక్షర్ పటేల్?ను వైస్ కెప్టెన్సీ నుంచి ఎందుకు తప్పించారో కూడా తనకు తెలియదని అన్నారు. ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా జట్టును సెలెక్ట్ చేస్తారని అనుకున్నానని.. కానీ సెలెక్టర్లు అంతకు ముందు ఆటగాళ్ల ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్నారేమోనని ఆయన పేర్కొన్నారు.యశస్వి జైస్వాల్ విషయంలో కూడా శ్రీకాంత్ సెలెక్టర్ల నిర్ణయాన్ని విమర్శించారు. "యశస్వి జైస్వాల్ అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో కూడా అద్భుతంగా ఆడాడు, అయినప్పటికీ అతన్ని జట్టులోకి తీసుకోలేదు. అసలు అతను ఏం చేశాడు?" అని ప్రశ్నించారు. శివం దూబేను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారో కూడా తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

**ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు ఇదే:**సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్, హార్దిక్ పాండ్యా, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, శివం దూబే, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా.

## ఆ జోష్ ఎక్కడ మీనాక్షి..?



అందాల భామ మీనాక్షి చౌదరి తెలుగులో సూపర్ హిట్ అందుకుంటున్నా కూడా అమ్మడి కెరీర్ జోరందుకోవట్లేదు. లాస్ట్ ఇయర్ తెలుగు, తమిళ భాషల్లో దాదాపు ఆరు సినిమాల్లో నటించింది మీనాక్షి చౌదరి. అందులో సూపర్ స్టార్ మహేష్ తో గుంటూరు కారం తో పాటు దళపతి విజయ్ ది గోట్ సినిమా కూడా ఉన్నాయి. ఆ 6 సినిమాల్లో అమ్మడు కేవలం రెండు సినిమాలతోనే హిట్ అందుకుంది. లక్కీ భాస్కర్ సూపర్ హిట్ కాగా.. గుంటూరు కారం, గోట్ ఆశించిన స్థాయి ఫలితాన్ని అందుకోలేదు.ఐతే గుంటూరు కారం సినిమా మీనాక్షి అసలెందుకు చేసిందని ఆమె ఫ్యాన్స్ డౌట్ పడుతున్నారు. హీరోయిన్ గా చేస్తున్న మీనాక్షి ఇలా ఒక సైడ్ రోల్ కి అంకితమవడం డిజప్పాయింట్ చేసింది. ఐతే అది త్రివిక్రం, మహేష్ కాంబో సినిమా కాబట్టి ఏదో అలా నడిచింది. ఐతే మీనాక్షి ఈ ఇయర్ మొదట్లో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుంది. మీనాక్షి చౌదరి ఆ సినిమా హిట్ తో మళ్లీ జోష్ పెంచుకుంటుందని అనుకోగా కానీ అమ్మడి ఆశించిన స్థాయి ఛాన్స్ లు అందుకోవట్లేదు.మీనాక్షి చౌదరి ప్రెజెంట్ నవీన్ పొలిశెట్టితో అనగనగా ఒక రాజు సినిమా చేస్తుంది. ఆ సినిమా తప్ప మరో సినిమా ఛాన్స్ అందుకోలేదు అమ్మడు. మరి తెలుగు, తమిళ్ లో వరుస సినిమాలు చేస్తూ హిట్లు ఫ్లాపులు సమతూకం చేసుకుంటున్న మీనాక్షి సడెన్ గా ఇలా ఛాన్స్ లు లేకపోవడం ఫ్యాన్స్ కి షాక్ ఇస్తుంది. ప్రెజెంట్ అమ్మడు జపాన్ టూర్ కి వెళ్లింది. జపాన్ వీధుల్లో ఫోటోస్ దిగుతూ వాటిని తన సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది మీనాక్షి.ప్రస్తుతం మీనాక్షి ఫోటోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. మీనాక్షి కూడా వచ్చిన సినిమానే చేద్దాం అనుకుంటూ ఉంది. మరి మీనాక్షి అనగనగా ఒక రాజు తర్వాత మరో సినిమా ఏం చేస్తుంది అన్నది త్వరలో తెలుస్తుంది. మీనాక్షి చౌదరికి తెలుగులో మంచి క్రేజ్ ఏర్పడింది. ఐతే అమ్మడు చేస్తున్న సినిమాల్లో చాలా వరకు మిస్ ఫైర్ అవుతున్నాయి. అందుకే కెరీర్ విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత నవీన్ సినిమానే చేస్తుంది మీనాక్షి. ఒకటి రెండు ఆఫర్లు వచ్చినా చేయనని చెప్పిందట. నవీన్ తో చేస్తున్న అనగనగా ఒక రాజు సినిమా సక్సెస్ అయితే మళ్లీ జోష్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.

## ప్యారడైజ్.. నాని మీద భారీ బెట్..?



న్యాచురల్ స్టార్ నాని ఈమధ్య కెరీర్ లో చాలా రిస్కీ డెసిషన్స్ తీసుకుంటున్నాడు. వరుస సక్సెస్ లు ఒక పక్క జోష్ ఇస్తుంటే నెక్స్ట్ దాన్ని మించి అనిపించేయాలని ఒక దానికి మించి మరో సినిమా ప్లాన్ చేస్తున్నాడు నాని. దసరాతో నానిలోని మాస్ ని చూపించిన శ్రీకాంత్ ఓదెల ఈసారి ది ప్యారడైజ్ అంటూ మరో కొత్త మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాలో నాని పాత్రలో వేరియేషన్స్ ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పిస్తాయని టాక్.ఈ సినిమాలో నాని జడల్ అనే డిఫరెంట్ రోల్ లో ఆడియన్స్ కి షాక్ ఇస్తారట. నాని జడలతో కనిపించడం కూడా ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేయబోతుంది. ఐతే నాని ప్యారడైజ్ సినిమాతో కెరీర్ లోనే హైయ్యెస్ట్ బడ్జెట్ తో వస్తున్నాడని తెలుస్తుంది. నాని ప్యారడైజ్ సినిమాను 150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారట. ఇప్పటివరకు నాని సినిమా హయ్యెస్ట్ అంటే అది 70 కోట్లు మాత్రమే. అంటే ది ప్యారడైజ్ కి డబుల్ బడ్జెట్ తో సినిమా చేస్తున్నారు.ఈ సినిమా మీద నానికి ఉన్న నమ్మకం.. నిర్మాతలను అంత బడ్జెట్ పెట్టేలా చేస్తుందని అంటున్నారు. అంతేకాదు నాని ఈ సినిమాతో మరోసారి తన వర్సటాలిటీ చూపిస్తాడని తెలుస్తుంది. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా మరోసారి నాని మాస్ స్టామినా ఏంటో చూపించేలా చేస్తున్నాడట. తప్పకుండా నాని అండ్ టీం ది ప్యారడైజ్ కోసం భారీ రేంజ్ లో కష్టపడుతున్నారని తెలుస్తుంది.నాని కూడా కెరీర్ లో ప్రతి సినిమాను మొదటి సినిమాలానే కష్టపడుతున్నాడు. ఈరోజు నీకొచ్చిన ఈ ఛాన్స్ తోనే నువ్వు ప్రూవ్ చేసుకోవాలని తను ప్రతి సినిమాకు పనిచేస్తానని అంతకుముందు నాని చెప్పాడు.ఐతే ది ప్యారడైజ్ విషయంలో మాస్ డోస్ మరింత పెంచి ఒక రేంజ్ లో ఉండాలని ప్లాన్ చేస్తున్నారట. తప్పకుండా ది ప్యారడైజ్ సంథింగ్ స్పెషల్ మూవీగా ఉండబోతుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. శ్రీకాంత్ కూడా దసరాతో ఇచ్చిన డోస్ కన్నా డబుల్ ఇంపాక్ట్ తో ఈ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది. నాని ఈ రేంజ్ లో కష్టపడుతున్నాడు అంటే సినిమా తప్పకుండా నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని చెప్పొచ్చు. నాని ప్యారడైజ్ కమర్షియల్ హిట్ మాత్రమే కాదు అవార్డుల గురి కూడా పెట్టారని తెలుస్తుంది.

## నెగటివిటీ వస్తుందని తెలిసి కూడా ఆ సినిమా చేశా

సెలబ్రిటీలు ఏం చేసినా సెన్సేషనే. హీరోయిన్ల విషయంలో ఇది ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. వాళ్లు చేసేది ఎక్కడైనా సరే సిట్యుయేషన్స్ తో పన్లేకుండా వారి గురించి ఈజీగా మాట్లాడేస్తుంటారు. వారి కష్టాన్ని చూడకుండా ఎంతో మంది హీరోయిన్ల విషయంలో నెగిటివ్ కామెంట్స్, ట్రోల్స్ చేస్తూ ఉంటారు. అయితే కొందరు ఆ కామెంట్స్ ను పట్టించుకుని ఫీలైతే, మరికొందరు మాత్రం వాటిని లైట్ తీసుకుంటూ ఉంటారు.తాజాగా కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్



ఈ విషయంపై మాట్లాడారు. అనుపమ ప్రధాన పాత్రలో నటించిన పరదా సినిమా ఆగస్ట్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న అనుపమ సోషల్ మీడియాలో వస్తున్న కామెంట్స్ ను పట్టించుకోవడం మానేసినట్టు వెల్లడించారు.కెరీర్ స్టార్టింగ్ లో ప్రతీ పోస్ట్‌కీ వచ్చిన కామెంట్లన్నీ చదివేదాన్నని, అప్పట్లో నెగిటివ్ కామెంట్స్ విని చాలా బాధపడ్డానని, కానీ ఎక్స్‌పీరియెన్స్ వచ్చాక అవన్నీ చాలా చిన్న విషయాల్లా అనిపిస్తున్నాయని, అందుకే అసలు కామెంట్స్ గురించి పట్టించుకోవడం లేదని, కేవలం తాను ఏం చెప్పాలనుకుంటున్నానో ఆ విషయాన్ని చెప్పి వదిలేస్తున్నట్టు తెలిపారు.టిల్లూ స్క్వేర్ సినిమా రిలీజ్ కు ముందు కూడా తనపై, తన పాత్రపై నెగిటివ్ కామెంట్స్ చాలా వచ్చాయని, కానీ సినిమా రిలీజయ్యాక తన క్యారెక్టర్ కు, నటనకు మంచి కాంప్లిమెంట్స్ వచ్చాయని, సినిమా రిలీజ్ టైమ్ లో నెగిటివిటీ వస్తుందని తెలిసి కూడా తాను లిల్లీ పాత్రను చేశానని, అలాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేసినప్పుడే నటిగా మరో మెట్టు ఎక్కగలమని, ముందు అనుకున్నట్టే టిల్లూ స్క్వేర్ ప్రమోషన్స్ లో చాలా మంది ఇబ్బందికర ప్రశ్నలు అడిగారని, ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ హీరోయిన్లనే అడుగుతారని, దానికి కారణం హీరోయిన్స్ ను అలాంటి ప్రశ్నలు అడిగితేనే వాళ్లకు ఎక్కువ వ్యూస్ వస్తాయి కాబట్టి అని, ఆ టైమ్ లో అడిగిన ప్రశ్నలకు ఆన్సర్లు ఇవ్వడం చాలా కష్టంగా మారిందని అనుపమ చెప్పారు.

## హిట్ అయినా చీవాట్లు తప్పలేదన్న హీరోయిన్!



సినిమా హిట్ అయితే ప్రశంసలు సహజం. ఏ నటికైనా హిట్ మాత్రమే కీలకం. విజయం ముంగిట అన్ని చిన్నబోతాయి. విమర్శ అనే మాటే వ్యకమవ్వదు. కానీ మలయాళం బ్యూటీ దర్శనా రాజేంద్రన్ మాత్రం విజయం అందుకున్నా? ప్రశంసతో పాటు విమర్శలు..చీవాట్లు కూడా తిన్న నటిగా పేర్కొంది. మలయాళ చిత్రం హృదయంలో అమ్మడు ప్రణవ్ లాల్ కి జోడీగా నటించిన సంగతి తెలిసిందే. యూత్ ఫుల్ స్టోరీ మంచి విజయం సాధించింది. %-%దర్శనా%-% సాంగ్ తో తెలుగింట బాగా పాపులర్ అయింది.కానీ సినిమా చూసిన చాలా మంది తనని తిట్టుకున్నారని అభిప్రాయ పడింది. ప్రణవ్ లాల్ పక్కన తాను సెట్ అవ్వలేదని విమర్శలు ఎదుర్కుటన్నట్లు తెలిపింది. ఇండస్ట్రీలో కొందరు తన ముందు మాట్లా డకపోయినా? వెనక విమర్శలు చేసారంది. ఆ విమర్శలకు తానెంతో బాధపడినట్లు తెలిపింది. సినిమా హిట్ అయింది కాబట్టి ఆ మాత్రమైనా ఉండగలిగానని, లేదంటే? మరిన్ని విమర్శలతో మనసు మరింత గాయపరిచేవారంది. తన అందాన్ని ఉద్దేశించి చేసిన కామెంట్లు మాత్రం తనని ఎంతగానో బాధపెట్టాయని , కొన్ని రోజుల పాటు ఆ మాటలు గుర్తొచ్చి క్షోభకు గురైనట్లు తెలిపింది.సోషల్ మీడియాలో వచ్చిన ప్రతీ కామెంట్ చదివానని తెలిపింది. అయితే ఎన్ని విమర్శలు ఎదుర్కున్నా? ఏ నాడు ఆత్మ విశ్వాసం కోల్పోలేదని , నటనా రంగంలో ఇలాంటివి సహజంగా భావించి ముందు కెళ్తు న్నట్లు తెలిపింది. తాజాగా ఈ బ్యూటీ పరదా సినిమాతో టాలీవుడ్ లో రీలాంచ్ అవుతోంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, దర్శన రాజేంద్రన్ కీలక పాత్ర పోషిస్తుంది.పరదా కంటే ముందే అమ్మడు పదేళ్ల క్రితమే తెలుగు లో ఎంట్రీ ఇచ్చింది. మూడు ముక్కల్లో చెప్పా లంటే అనే సినిమాలో నటించింది. సినిమాలో కీర్తి పాత్ర పోషించింది. తమిళ్ , తెలుగులో ఈ చిత్రాన్ని మధు మిత తెరకెక్కించారు. ఎస్. పి చరణ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కానీ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. మరి పరదాతోనైనా దర్శన టాలీవుడ్ కెరీర్ పట్టాలెక్కుతుందేమో చూడాలి. కానీ తెలుగు పరిశ్రమలో నటీమణుల మధ్య పోటీ ఎలా ఉందో తెలిసిందే. ఆ పోటీని తట్టుకుని దర్శన నిలబడాలి సుమీ.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM